చీకటి జారింది.

గాలి నిలిచిపోయింది ఎందుకో! ఆఫీసుకు వెళ్ళిన జనం ఏనాడో ఇళ్ళకు చేరుకున్నారు. ముష్టి డెబ్భై రూపాయలకోసం, సీతాకోకచిలుకలాంటి మనసును చంపుకున్న యంత్రాలు మాత్రం బరువుగా అడుగులు వేస్తూ, ఏదో గొణుక్కుంటూ, పిచ్చిగా చేతివేళ్ళతో గాలిలో గీతలు గీస్తూ, కదిలిపోతున్నాయి.

ఆ గుంపులో వెంకట్రావుకోసం కళ్ళు పెద్దవి చేసుకుని సీత వెదికింది. తన్ను మోసగించి దృష్టిపథంనుండి ఎలా తప్పించుకోగలడు? లోతుకుపోయి ఎర్రబడ్డ కళ్ళు – నిర్లక్ష్యంగా పెరిగిన గడ్డం– అసహ్యంగా వంకరలు తిరిగి ఎముకల్ని వెదికే శరీరం. సొను భూతిగా సన్నబడ్డ కాళ్లు చేతులు – అలా కృంగి కృశించిపోయిన వెంకట్రావు సీతకంట బడకుండా ఎలా తప్పించుకోగలడు?

సీత నిట్టూర్చింది తనకు జ్ఞాపకశక్తి కంటూ వుంటే, వెంకట్రావు ఏడు గంటలు దాటినా ఇంటికి రాకపోవటం ఇదే మొదటిసారి. ఏమైందో ఏమో!...ఒకవేళ సూపరింటెండెంటు మరో రెండు గంటలు వుండి పొమ్మన్నాడేమో! ఇంటో నూరువంతుల నరకం అనుభవించే దానికంటె, ఆఫీసులో సగం రుచి చూడటం మరుగని గుమాస్తాలు సంతోషంతో పరేనంటారు. కాని వెంకట్రావు అలా కాదు. ఈ జీవితానికి హృదయాన్ని దూరంగావుంచి భార్యనూ, పిల్లల్నీ ప్రేమిం

చాడు. ప్రతి అణ
సృష్టించాడు. కా
వుండదు.

చీకటి భూమిని
లక్ష్మి కొవ్వమంది.
లుగా ఒకటే జ
కోసేందుకు ముం
చేయాలి. వైరాగ్
యిష్యకపోతే డా
వెంకట్రావు సాయ
నన్నాడు. మరీ మ
మతిమరుపు ఇంక
విషాదంగా నవ్వుత

సావిత్రి అరుగు

'అమ్మా! నాని
గింది. సీత మరో
చూసింది. ఒం
బాధగా నవ్వింది
వచ్చు. హిమాలయ
కాని రామం?...

సైకిలుగంట
కుంది. సీత వుల



# మారిన మనసులు

## ఆర్.యం.చిదంబరం

...కరిగించి జీవనగంగ
...అరదులో నీరుమాత్రం

...వుచ్ఛ్వాలా బిగించింది.
దానికి యూడురోజు
ం. మంచి మందులు
...న్నో ఆలోచనలు
చిట్కాలు ఫలితం
... వంక చూడాలి.
...తం మందు తీసుకొస్తా
...పకంచేస్తే 'అంతటి
...రాలేదు' అన్నాడు

...ద కొచ్చింది.
...కా రాలేదా?' అనడి
... వీధి చివరిదాకా
...రిగావున్న దీప స్తంభం
అన్నింటినీ సహించ
... మీద విరిగిపడ్డాసరే—
... పెద్ద సమస్య—
... (మోగి, పూరు
... లేచి నిలబడింది.

వెంకట్రావు మిత్రుడు నరహరి సైకిలుదిగి రెండు మెట్లెక్కాడు.

'వెంకట్రావు ఏదో పని వుండి అర్జంటుగా బెజవాడ వెళ్ళాడు. సాయంత్రం బీచి దగ్గర కనపడి, ఈ సంగతి మీతో చెప్పమన్నాడు. అనుకోకుండా వెళ్ళవలసి వచ్చింది కనక ముందుగా మీతో చెప్పలేకపోయాడు. అతను ఎప్పుడు వచ్చేదీ తెలియదు.'

సీతముఖం నల్లబడింది. బెజవాడలో తనవారెవరూ లేరే?

'ఏదైనా ఆఫీసు పనిమీద వెళ్ళారా?' అనడిగింది. చీకట్లో ఆమెముఖాన్ని చూట్టానికి ప్రయత్నిస్తూ 'అబ్బే! అలాంటి దేమీలేదు. అవునుసుమండి, ఆప నేమిటో నేను అడగనూ లేదు. అతను చెప్పనూలేదు' అన్నాడు సైకిలెక్కి పదిగజాలు వెళ్ళాక తిరిగి వచ్చాడు.

'మర్చిపోయాను సుమండి. ఈకవరు మీ కిమ్మన్నాడు! అంటూ ఏదో కవరందిచ్చాడు.

'ఏదైనా వుత్తరమై వుంటుంది' అనుకునేలోగా అతనే చెప్పాడు.

'తిరిగి వచ్చేదాకా అవుసరానికని యాభై రూపాయలున్నాయి అందులో. అతను వెళ్లిపోయిన పదినిమిషాలక్కాని ఆ కవరు చించి చూడాలన్న ఆలోచనకలగ నేలేదు. గుడ్డిదీపం వెలుతుర్లో చూస్తే అయిదు పదిరూపాయలనోట్లు వాటిని చుట్టేసుకున్న తెల్లకాగితం ముక్క. అందులో పదిపంక్తులు. సీత చదువుకుంది.

'నేను చేస్తున్న పని ఎంత ప్రమాదకరమైందో— తెలివితక్కువైనదో — నాకంటె ఎవరికీ తెలియదు. కాని ఈ పరిస్థితుల్లో మనిషన్నవాడు ఏం చేయగలడో అదే చేస్తున్నా. ఏవేవో జరుగుతాయనుకున్నా- నిజం-ఏవేవో జరిగాయి. కాని అనుకున్నట్టు కాదు. రామం బాగుపడతాడనుకున్నా. అతన్ని మనిషితో ఎలా పోల్చటమో అర్థం కాకుండా వుంది. వాడి భవిష్యత్తు నన్ను బాధిస్తోంది. నేను ఆత్మహత్య మాత్రం చేసుకోను. భయపడకు—మంచిభవిష్యత్తు కోసం వెదుకుతున్నా - అదిక్కడ దొరకదు - దొరకగానే తిరిగి వస్తాను. అందాకా ధైర్యంగావుండు. నువ్వేడుస్తానని తెలుసు- కాని ఏం చేయను?'

అదీ వెంకట్రావు చేసిన ఘనకార్యం — సీత నీడను చూశాననుకుంది. కానది, నీడకాదు — నిజస్వరూపం! సావిత్రిని లక్ష్మిని చూడగానే గుండె తరుక్కుపోయింది. ఏడుపు గొంతు చించుకొని వస్తోంది. కూతుళ్ళిద్దరికి వెలుగు చూపించాలి. ఎలా? పుట్టింటి వారెవరూ లేరు. వేలువిడిచిన తమ్ముడున్నాడు. అతనికి తను జ్ఞాపకం వుండకపోవచ్చు. ఉత్తరప్రత్యుత్తరాలు లేవు. రెండేళ్ళక్రితం కాకినాడలో వున్నాడు. ఇప్పుడెక్కడున్నాడో!

దీపం కాంతి తగ్గిపోయింది. కిరసనాయిలు పోసి వత్తి పెద్దది చేసింది.


'అమ్మా!అన్నయ్యయినారాలేదే?'...అని వాపోయింది సావిత్రి. లక్ష్మి మళ్ళీలేచి కొంతసేపు ఏడిచి నిద్రపోయింది. గోడువినే వారెవరూ లేరు.

వెంకట్రావుతో సీత పెళ్ళై సరిగ్గా ఇరవై సంవత్సరాలైంది. అప్పటికి ఆమెవయసు పధ్నాలుగు సంవత్సరాలు. ఏళ్ళతరబడి కట్టుకున్న గాలిమేడలు తళతళ మెరిశాయి. లోపలంతా చెత్తా చెదారం. వెంకట్రావు జీతం డెబ్భైరూపాయలు- దాన్నే ఏడువందలుగా భావించుకున్నారు. రామం పుట్టాడు. చూట్టానికి బాగుంటే చాలా మరి?...గారాబంతో మొదట్లో పూరుకున్నా, అతని అల్లర్లు అవధిదాటాయి. తిట్లు, దెబ్బలు మిఠాయుండలు — కొంతమందికి అతనంటే భయం. కొందరికికోపం, కొందరికిఅసహ్యం, కొందరికి జాలి-కాని జాలిపడేవారు తక్కువ—

'ఇకముందు ఏం చేయాలి?' అనిసీత ఆలోచిస్తూకూర్చుంది.భర్త ఎప్పుడువస్తాడో- అసలు వస్తాడో రాడో తెలియదు. రామం మీదే ఆశలు పెట్టుకోవాలి. అతన్ని మంచి దారికి తీసుకురాటానికి యత్నించాలి. అతను తల్చుకుంటే ఇలాంటి వంద కుటుంబాల్ని పెంచగలడు. కాని ఆ తలపు మొక్క వేయాలికదా!

రాత్రి పదైంది. చీకట్లో నక్షత్రాలు దీపాలు పట్టుకుని చందమామకోసం వెదుకుతున్నాయి. లక్ష్మి మరి లేవలేదు. సావిత్రి నాన్నకోసం ఎదురుచూసి నిద్రపోయింది. నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ రామం వచ్చాడు. అమ్మను చూడగానే ఆగిపోయాడు.

అయిదున్నర అడుగులఎత్తు. నిర్లక్ష్యంగా వదిలేసిన చింపిరిజుత్తు - భయంలేకుండా చూసేకళ్ళు - మాసిపోయిన పంట్లాం - చొక్కా - చొక్కాకు అక్కడక్కడ చిరుగులు.





మీ యిష్టంవచ్చినది తినండి
హ్యూలెట్స్
మిక్శ్చర్
భోజనానంతరం కలిగే కడుపు
నొప్పిని పూర్తిగా పోగొడుతుంది
సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్
86/A. నైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు-3



IWT CIH.1178



పెప్స్ గొంతు
మరియు
గుండె
బిళ్లలను
మీరు
చీకించేయడం
మీ దగ్గు త్వరితంగాపోవును
శ్వాసను చక్కరించి, నొప్పిని నివారించే ఔషధాల కరుపునట్టి అందరి శమనకర ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక ఊపిరిబుసగలిగించే క్రిము లను చంపును. పెప్స్ తక్షణ నివారణము గలిగించి క్రిములను నిర్మూలించును.



ఇందులో హానికర
ఔషధులు లేవు పిల్లలకు
సురక్షితంగా
ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు
గొంతు నొప్పి
పడిశెము, అధిక
కఫము బలుబులు
దగ్గులను
త్వరితంగా నివారించును
అన్ని మందు వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
SPY-55-Tel
సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ,
86, నైనప్ప నాయకన్ వీధి, మద్రాసు-1

'రామం!...ఇలారా!' అంది సీత.

రామం మౌనంగావచ్చి ఆమె కెదురుగా కూర్చున్నాడు. అమ్మముఖం వుబ్బి, కళ్లు రెండూ ఎర్రబడి, చెంపలమీద నీటిచార లుండటం అతను గమనించాడు. కాని అందు క్కారణం అడిగేందుకు వ్యవధి లేదు. రేపటి కార్యక్రమంగురించి రాత్రంతా ఆలోచించు కుని పథకం వేసుకోవాలి. అందుకేవున్న కాలం చాలిరాడక చస్తోంది.

'వేళకు ఇంటికి రమ్మని నీకెన్నిసార్లు చెప్పాను? పొద్దున్న పదింటికి వెళ్ళావు— ఇంతసేపూ ఎక్కడ తిరిగావ్? చెప్పా-లేకా ఇదే ప్రశ్న, నేనూ, మీ నాన్నా వేస్తున్నాం- ఒక్కనాడైనా నువ్వు జవాబివ్వలేదు'

'అమ్మా! నాన్న కనిపించరేం?' అన్నాడు ప్రశ్నకు జవాబివ్వక.

నాన్నవుంటే ఈపాటికి కుంభవృష్టి అవును.

సీత ధైర్యం దిగజారింది, వెక్కివెక్కి ఏడుస్తూ ఆ వుత్తరం అందిచ్చింది. ఉత్తరం చదువుకున్న అతనిముఖంలో ఎలాంటిమార్పు కలగలేదు.

'అమ్మా! ఈ మాత్రందానికి ఏడుస్తున్నావా...నాన్న ఏం రాశాడనుకున్నావ్? ఇక్కడ జీతం చాలటంలేదు కనక ఎక్కడికో వెడుతున్నానన్నాడు. డబ్బు దొరకగానే తిరిగి వస్తానన్నాడు. అంతేగా! నువ్వు వట్టి పిచ్చిదానివి.'

'నిజమేకావచ్చు!...కాని అందాకా మనల్ని ఎవరు పోషిస్తారు? డబ్బెక్కడిది? కష్టాల్లో ఆదుకునే బంధువులూ, స్నేహితులూ ఎవరూ మనకులేరు. ఈ స్థితిచూచి నవ్వేందుకుమాత్రం కోట్లకొలది జనంవున్నారు.'

రామం లేచి నిలబడ్డాడు...

'అదేమిటమ్మా!... ఇలాచూడు! నేను లేనూ? నీ కొడుకు రామంవుండగా ఎందుకు దిగులు? అంతా నేను చూసుకుంటాను. నువ్వేం భయపడకు. నాకు బుద్ధొచ్చింది. ఇంతకాలం ఏం తెలియకుండా తిరిగినందుకు సిగ్గుపడుతున్నా- నన్ను క్షమించమ్మా!'

సీత అతనికేసి ఆశ్చర్యంగా చూసింది. అతనిమాటలు నమ్మాలో, నమ్మకూడదో ఆమెకు తెలిసిందికాదు.

ఉన్నట్టుండి లక్ష్మిలేచి ఏడుపు సాగించింది. ఎంత సముదాయించినా ఊరుకోలేదు. సావిత్రికూడా మేలుకుంది.

'అన్నయ్యా!... త్వరగా దయచేసినట్టున్నావు!' అంది ఆవులిస్తూ.

'రామం? ... ఇలా పూరుకుంటే లాభం లేదు - వళ్ళు చురుక్కుమంటోంది. ప్రమాదిస్తే ఏంచేసేది? వెంటనే వెళ్లి ఆ డాక్టరుగార్ని పిల్చుకురా. ఆయన రానంటే సరేనని తిరిగిరాకు. నాన్నగారు వూళ్లోలేరని, పరిస్థితి ప్రమాదించిందని బతిమాలు- తెలిసిందా?"

"అలాగే" సరేనని బయలుదేరాడు. వీధి గుమ్మందాకా వెళ్లి తిరిగివచ్చాడు.

'అమ్మా! ఒకవేళ ఆయనేదైనా ఇంజక్షనుమందు కొనమంటే ఏంచేయటం? డబ్బులేదుగా!"

'పదిదాటాక మందులషాపులు మూసేస్తారు. ఆ సంగతి నీకు తెలియకపోయినా ఆయనకు తెలుసు. ఆయనే మందు తెస్తారు. తరువాత బిల్లు చెల్లించవచ్చు" అంది సావిత్రి అతన్ని అనుమానిస్తూ.

"అబ్బ!...ఈ డాక్టర్ల సంగతి నీకు తెలియదు సావిత్రి! ఏదైనా వంక పెట్టి రానంటారు. అర్ధరాత్రయినా సరే! మందుల దుకాణం తెరిపించేశక్తి నాకుంది. అదంతా నేను చూసుకుంటాను" అంటూ ఓ పది రూపాయలకాగితం తీసుకునివెళ్లాడు. సీత నిట్టూర్చింది. సావిత్రి ఏమిటో గొణుక్కుంది. గడియారంముల్లు చకచకా కదలిపోయింది. రెండుగంటలదాకా చూశారు. రామం రాలేదు. పొరపాటు అనుకున్నదంతా పొరపాటు.

* * *

ఉదయం ఏడుగంటలకు రామం తిరిగి వచ్చాడు.

"అమ్మా! రాత్రి నేను వెళ్లేసరికి ఆయన ఇంటిదగ్గర లేడు. ఎక్కడికో వెళ్ళారుట. రాత్రంతా అక్కడ జాగరంచేశాను. పదగంటలకు వస్తానన్నారు. ఎలావుంది చిన్నిచెల్లాయికి?" అంటూ ఆప్యాయంగా నుదుటి మీద చేయుంచి ఛటుక్కున వెనక్కి గెంతాడు. నిప్పుకణికెలా వుంది.

"అన్నయ్యా!...ఇంట్లో అన్నీ నిండుకున్నాయి. ఎలా?" అనడిగింది సావిత్రి.

రామం అనుకోకుండా ఆమెకేసి చూశాడు. పద్నాలుగేళ్లునిండినా యౌవనం వికసించలేదు. ముఖంమీద విషాదమే కాని ఆనందంలేదు. చిరిగి కుట్లుకొట్టుకున్న బట్టలు. వెంకట్రావు సంపాదన దేనికి సరిపోతుంది? పోషణవుంటే చెల్లాయి ఎంత అందంగా వుంటుందో రామం వూహించగలడు.

"దానికేం? నాన్న ఇచ్చిన డబ్బులో నలభై రూపాయలున్నాయిగా!"

సీత వంటింటోంచి బయటకువచ్చింది.

'నిన్నటి పదిరూపాయలు ఏమయ్యాయి?' సావిత్రి సామాన్లు చెబుతుంది కానుక్కరా' రామం నవ్వుకున్నాడు. వెర్రివాళ్ళు కాక పోతే అపదిరూపాయలింకా కూర్చున్నాయనుకుంటున్నారు.

"అరెరె!...చెప్పటం మర్చిపోయాను సుమా! నిన్నరాత్రి డాక్టరుగారింటి అరుగు మీద కునికిపాట్లుపడుతూకూర్చుంటే ఎవరో చెక్కేశారు. నాసొమ్ము దొంగ తన్నుకు

పోవటం ఇదే మొదటిసారి. మీకసలు ముఖం చూపకూడదనుకున్నాను..."

మరో పదిరూపాయలు తీసుకుని సావిత్రి చెప్పిన సామానులు గుర్తుంచుకుని వెళ్లాడు.

"అమ్మా! వాడిమాటలు నమ్మవద్దని నీకు ఎన్నిసార్లు చెప్పాను? వాడిమీద నీకెందుకింత ప్రేమ? అసలు రామం చెడిపోటానికి నువ్వే కారణం. నాన్న వాడికి జడిసే పారిపోయాడు. ఓపికతో సరిదిద్దాలని చూశాడు. మనిషన్న తరువాత కాస్తో, కూస్తో సిగ్గంటూ వుండక్కర్లేదూ? అదీ లేదు-బిండకిమాత్రందున్న పోతులా తయారు" సావిత్రి ఆవేశంగా చెప్పుకుపోయింది.

'సావిత్రీ! నోరు మూసుకో! నీకంటె నాకు బాగా తెలుసు. ఏదో ఒకనాడు వాడు బాగుపడతాడన్న ఆశ నాకుంది.' సీత కళ్ళు నీటితో నిండిపోయాయి.

ఇది సావిత్రికి కొత్త కాదు. వెంకట్రావు వున్నప్పుడు రోజూ ఇదే రభస. రామం చదువు సెకండుఫారంలో ఆగిపోయింది. ప్రతి రోజూ ఎవరో ఒకరు అతన్ని గురించి ఫిర్యాదు చేసేవారు. మేష్టరు చేతులు వాచేలాగ బెత్తంతో కొట్టేవారు. స్కూల్లో ప్రతి పిల్లాడితోనూ జగడాలు. ఒకటి రెండుసార్లు చిన్న దొంగతనాలు చేసేసరికి స్కూల్లోంచి 'డిస్ మిస్' అయ్యాడు. దాంతో అతని భవిష్యత్తు తలుపులు మూసుకుంది. ఏదైనా పని చేసుకు బతుకుదామన్న ఆలోచన అతనికెన్నడూ కలగలేదు. ఎవరికీ తెలియకుండా ఇంట్లోంచి డబ్బు తీసుకుపోవటం అతనికి కరతలామలకం. వెంకట్రావు తను నేర్చిన విద్యలన్నీ ప్రయోగించి చూశాడు. లాభం లేకపోయింది. పొద్దున్నే లేవగానే వుంటే కాఫీ తాగి పూరంతా తిరిగి ఏ ఒంటిగంటకో ఇల్లు చేరుకోటం - అన్నం తినిపోతే మళ్లీ రాత్రి పది - పన్నెండుకో రావటం. అదీ అతని దైనందిన కార్యక్రమం. ఎక్కడకు వెడతాడో - ఏం చేస్తాడో ఎవరికీ తెలియదు.

'బాధ్యత నెత్తిమీద పడితే బాగుపడతాడనుకున్నా - ఇంతేనా?' అనుకుంది సీత.

కాకినాడలో వున్న తమ్ముడికి సంగతులు వివరిస్తూ సీత వుత్తరం రాసింది. అయిదు రోజుల తరువాత జవాబు వచ్చింది. జరిగిన దానికి సానుభూతిగా పది పంక్తులు - తన కష్టాల సారాంశం అయిదు పంక్తులు. అంతే వుత్తరం. మర్నాడు పాతిక రూపాయల మనియార్డరు వచ్చింది. సమయానికి రామం హాజరయ్యాడు.

'అన్నయ్యా! కిందటిసారి వచ్చాలు తెమ్మని పది రూపాయలిస్తే, సామ్మస్వాహా చేసి కోమటి కొట్లో అప్పు తెచ్చావా?'

రామం సావిత్రికేసి చిర్రాగ్గా చూశాడు.

'ఎవరు చెప్పారు నీకు? అంతా శుద్ధ అబద్ధం.'

'అవును. నువ్వు చెప్పింది అబద్ధమే! నిన్న నేను వెడితే సావుకారే అంతా చెప్పాడు.'

'అమ్మా! నాకో ఇరవై రూపాయలు అర్జంటుగా కావాలి.' అన్నాడు సావిత్రి కేసి చూడకుండా.

'దేనికి? ఇదేమన్నా రాజాగారి ఖజానా అనుకున్నావా?'

'మనియార్డరు రావటం కళ్లారా చూశాడు కదే అమ్మా!' అంది సావిత్రి.

'అబ్బే! నాకు మాత్రం కష్టసుఖాలు తెలియవా ఏమిటి? అలా ఎందుకనుకుంటాను? ఇంత కాలం చదువు-సంధ్య, పని - పాటా లేకుండా తిరిగానా మరి! ఇప్పుడు బుద్ధొచ్చింది.'

'అసలు నీకు బుద్ధిరానిదెప్పుడు?' అని ఖండించింది సావిత్రి.

'అడ్డుపుల్ల వేయకు. ఇలా ఎంత కాలం మీకు భారంగా ఉంటాను? హైస్కూల్లో వైర్ లెస్ కోర్సు మొదలు పెట్టారు. ఆరునెలలు ట్రెయినింగ్ మొదట్లో ఇరవై రూపాయలు కట్టాలి. ఆ తరువాత ఫీజులేదు. చదివి ప్యాసవుతే వందరూపాయలు జీతం-అవకాశాన్ని ఎందుకు వదులుకోవాలి?'

'వంద దమ్మిడీలు సంపాదించలేవు!' అంది సావిత్రి.

'నీ మాటలు నేను నమ్మను!' అంది సీత. రామం రుజువు చేయటానికి పూనుకున్నాడు. ఆ కోర్సుకు సంబంధించిన పుస్తకాలు చూపించాడు. సావిత్రివద్దంటున్నా సీత ఇరవై రూపాయ లిచ్చింది.

అంటే, ఆరు నెలలదాకా రామం సంపాదిస్తాడన్న ఆశను దూరంగా వుంచాలి. ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఆమె పరిస్థితి చూసి జాలిపడి ప్లీడరుగారింట్లో వంట పని కుదిర్చారు. నెలకు ముప్పైరూపాయలు జీతం. తను ఎవరి కోసం జీవిస్తున్నదో ఆలోచించి తేల్చుకో

## వరాలమూట

పి. గణపతిశాస్త్రి

చిలకా! ఒకపరి చెప్పరాదటే
చెలువునితో ఈ మాట!
కలకాల మ్మెదలో దాచినదీ
తళుకుల వరాల మూట!
చెలితో కులికెదు గాసీ వినుమొక
పలుకే! మాట! మాట!
పులకండము పెట్టెదనే ముద్దులు
గులికే కెంపుల నోట!
చిలకా! ఒకపరి చెప్పరాదటే!
చెలువునితో ఈ మాట!

లేకపోయింది. సావిత్రికి చదువులేదు. తెలివి తేటలుంటేమాత్రం డబ్బులేనప్పుడు పెళ్ళిలా చేయటం? ఇల్లు కదలి ఎరుగని సీత తల వంచుకుని పనికిపోతుంటే చూడలేక సావిత్రి కుమిలి కుమిలి ఏడ్చింది. రామం తనకేమీ పట్టనట్లు ఏవో పుస్తకాలతో తిరిగేవాడు. దైనందిన కార్యక్రమంలో ఎలాంటి మార్పు లేదు.

ఆ రాత్రి రామం వుషారుగా వచ్చాడు.

'అమ్మా!...శుభవార్త!' అన్నాడు.

పనిచేసి అలసిపోయి వచ్చిన సీత ఏమిటన్నట్లు చూసింది.

'చెల్లాయికి మంచి సంబంధం తీసుకొచ్చాను. రాజాలాంటి సంబంధం.'

సీత మౌనంగా వుండిపోయింది.

'అదేమిటమ్మా! నీకు సంతోషంగా లేదూ?'

'ముందు వివరాలు చెప్పు.'

'గ్రేట్!...నాన్న పనిచేసే ఆఫీసులో హెడ్ క్లార్కు. చాలా మంచివాడు. డిఫ్ఫెవంతులు అంతా సిరపడిపోయింది. నువ్వు సరేనంటే పదిరోజుల్లో పెళ్ళి. అబ్బ! ఇన్నాళ్ళుగా ఎంత బాధపడ్డాననుకున్నావే! ఇప్పుడు కొస్త మనశ్శాంతి.'

'ఛీ! నోరుముయ్! అతనికి యాభై ఏళ్ళు దాటాయి. నాకు బాగా తెలుసు. చెట్లలా ఎదిగిన కొడుకులు. కూతుళ్ళు, సావిత్రిలాంటి చిన్నపిల్లను ఆ ముసలాడి కివ్వాలని ఎలా అనగలిగావ్? నీకు సిగ్గులేదూ? ఈ పెత్తనం నిన్నెవరు నెత్తిన వేసుకోమన్నారు? నీ దారి నువ్వు చూసుకుంటే మాకు పదివేలు-నువ్వు చెప్పేలా చేసే దానికంటె పీక పిసికి అవతల పారేస్తాను. ఇకముందెప్పుడూ నా ముందు ఇలాంటి మాటలనకు' అని కసిరికొట్టింది సీత.

రామం ఛటుక్కున లేచి వీధిలోకి వెళ్ళిపోయాడు.

సీత గతుక్కుమంది.

'వీడు కూడా మీ నాన్నలా...' అంటూ ఆగిపోయింది.

'ఊరుకోమ్మా!...ఆకలవుతే అతనే తిరిగి వస్తాడు.' అని వూరడించింది సావిత్రి. కాని అలా జరగలేదు.

రామం రెండురోజులదాకా ఇంటి ముఖం చూడలేదు. సీత ఆందోళనపడసాగింది. మూడోనాడు మధ్యాహ్నం నరహరి వచ్చాడు.

'వెంకట్రావు సంగతేమైందో తెలిసిందా?' అనడిగాడు.

'లేదు...మీకు?' అంది సీత.

'ఏమీ అంతు చిక్కటంలేదు. ఆఫీసుకూడా ఏ సంగతీ తెలియజేయలేదు. ఉద్యోగం రాజీనామా చేశాడేమోనంటే, అందుకు ఆధారాలులేవు. మిమ్మల్నడిగితే ఏదైనా తెలుస్తుందనుకున్నాను నేనూ

ప్రయత్నిస్తున్నా...'

నరహరి ఏదో అనటానికి ప్రయత్నిస్తూ రెండు నిమిషాలు గడిపాడు.

'ఒక్క సంగతి చెప్తాను. మీ మనసుకు బాధ కలిగిస్తుందని నాకు తెలుసు. అయినా దాచిపుంచటం శ్రేయస్కరం కాదు. మీ రామం ఏం చేస్తున్నాడో తెలుసా?' ఎందుకో భయపడుతూ ఆగాడు.

'తాగి తందానా లాడుతున్నాడు. నా కళ్ళతో చూశాను. పేక, జూదం కూడా ఆడుతున్నాడని విన్నాను. చెప్పి చూడండి. వింటే అదృష్టం-పాపం! వెంకట్రావు మనసు విరిగింది-ఫలితం చిక్కలేదు-'

సీత అలాగే గుమ్మానికి జారబడి కళ్ళు మూసుకుంది. నరహరి అన్నదంతా ఆమె ముందే వూహించుకుంది. కళ్ళు తెరిచి చూసేసరికి అత నక్కడలేడు. సావిత్రితో ఈ మాట చెప్పకూడ దనుకుంది. రాత్రి పన్నెండు.

గడ్డ కట్టుకుపోయిన నిశ్శబ్దాన్ని చీలుస్తూ ఎవరో తలుపుతట్టారు. రెండు నిమిషాలకు నలుగురైదుగురు మనుష్యులు రామాన్ని మోసుకొచ్చి మంచంమీద పడుకోబెట్టారు.

'తాగి ఎవరితోనో తగాదా పెట్టుకున్నట్టున్నాడు. తన్ని నేల పడేశారు. దిక్కులేకుండా పడుంటే మోసుకొచ్చాం-' అని వచ్చిన మనుష్యులు వెళ్ళిపోయారు. సీత పరీక్షగా చూసింది. బట్టలనిండా మట్టి. బురద-నుదుటిమీద-మోచేతులమీద గాయాలు-రక్తపు జీరలు ఎర్రగా, భయంగా కనిపించాయి. మత్తులో ఉన్నాడేమో, పరిసరాల్ని గుర్తించే స్థితిలో లేడు. సావిత్రి దూరంనుండి చూస్తూ నిలబడింది. సీత 'తపీ తపీ' మని తల నాలుగుసార్లు మంచానికేసి కొట్టుకుంది. ఆమె చేయగలిగినదంతే.

* * *

అలవాటులేని పనిచేస్తే శరీరం తిరగబడుతుంది. బండచాకిరీ చేస్తూవచ్చిన సీత రెండు నెలల్లో జ్వరంతో మంచం పట్టింది. సరైన పోషణ లేక కృశించి పోయిన శరీరం దాంతో

# మారిన మనసు

మరీ బలహీనమైపోయింది. ఇంటో లేచి పదడుగులు తిరిగేందుకూడా ఓపికలేకపోయింది. వంటపనే ఆధారం-ఎన్నాళ్ళు వెళ్ళకుండా వుండగలదు? రామం ఏది పట్టించుకోడు-చివరకు తెగించి సావిత్రే వెళ్లింది. అలా సవ్యంగా సాగితే, కోలుకున్నాక సీతే వెళ్ళేది-కాని అనుకోకుండా ఆ సంఘటన జరిగింది.

ఆ సాయంత్రం రామం ఇంటికి వచ్చేసరికి అమ్మ మంచంమీదపడి మూలుగుతోంది. సావిత్రి ఓ మూల పడుకుంది. ఆ భయంకర నిశ్శబ్దం అతన్ని ఆలోచనలోకి విసిరివేసింది.

"అమ్మా!...ఎలా వుంది వంటో?... చెల్లాయి పనిలోకి వెళ్ళలేదా?"

"లేదు. వాళ్ళతో ఏదో గొడవైంది. మానుకుంది."

"అరె!...అలా మానుకుంటే ఎలా? మన జీవనాధారం అదేకదూ! త్వరగా లేచి వెళ్ళమను."

'ఈమాట అనేందుకు నీకు సిగ్గులేదూ? ఆడదాని సంపాదనమీద బతుకుతున్నావు. ఆ ప్లీడరు కొడుకు ఏదో అన్నాడట."

రామం పకపకనవ్వాడు.

"ఓస్! అంతేకదా!...ఆమాత్రం దానికి పని మానుకుంటారా?"

సీత గుండె కుతకుతలాడింది. ఆమెలో సహనం నశించింది. పిశాచంలా ఆవేశం ఆవరించింది. తనకొడుకు మానవత్వాన్ని కూడా మర్చి స్వార్థంతో ఒకటైపోయాడనేసరికి ఆమెవళ్ళు మరచింది. గబగబవెళ్లి చెంపలు రెండూ చెళ్లుచెళ్లు మనిపించింది.

"అంతేకదాని తేలిగ్గా అంటున్నావా? నీకు అభిమానం ఏమూలనైనావుందా? దాని చేయిపట్టుకు లాగాడు-ఇంకా ఏమేమో అన్నాడు. డబ్బిస్తానన్నాడు. చాలా? ఇంకా చెప్పమంటావా? అది ఏడుస్తూ వచ్చింది" అనరిచింది.

"నిజంగానా!...చెల్లాయిని అంతపని చేశాడా?...వుండు, వాడిపొగరు అణిచేస్తాను. తల బద్దలుకొడతాను. కసిదీర నరకేస్తాను" అంటూ లేచాడు రామం. నిద్రపోతున్న ఏవో ప్రచండశక్తులు మేల్కొన్నాయి. మహాప్రవాహంలా ముందుకురకమన్నాయి.

సీత గుమ్మానికడ్డంగా చేతులు బారచాపి నిలబడింది.

'ఆగు, అదో ఘనకార్యంకాదు. అలా చేయటంవలన ఎవరికీ లాభంలేదు. నువ్వు జైలుకు వెడతావు. మేం తలెత్తుకుని బతకలేం. అసలు మనవంశంలో ఎవరూ ఇంతవరకూ గుమ్మం దిగలేదు. ఉన్నదానితో గుట్టుగా, మర్యాదగా బతికారు. మీనాన్నగారూ నేనూ ఇరవై సంవత్సరాలు అలాగే జీవించాం. నీమీద ఆశలు పెట్టుకున్నాం. కాని మా నోట్లో మట్టికొట్టావు. అందుచేత నోరు మూసుకుని పడివుండు. నీమగతనాన్ని చూపటానికి ఇది సరైనమార్గంకాదు.'

రామం తలవంచుకుని బయటకు వెళ్లిపోయాడు. సీత అతన్ని అడ్డుపెట్టలేదు. తిన్నగా పార్కుకుపోయి ఓమూలగా కూర్చున్నాడు. అమ్మమాటలు చెవుల్లో పదేపదే వినిపిస్తున్నాయి. ఏడుపు ముంచుకొచ్చింది. తనివితీర ఏడ్చాడు. తల బాదుకున్నాడు. పిచ్చివాడిలా జుత్తు పీక్కున్నాడు. ఈ ఇరవై సంవత్సరాలు వృధాగా దొర్లిపోయాయి. బాధ్యతారహితంగా, ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించటంవలన తను, నాన్న, అమ్మ, చెల్లాయి అందరూ నాశనమవుతున్నారు. నాన్న అప్పుడే తెరవెనక్కి వెళ్ళిపోయాడు...ఛీ! తనబతుకు ఓ బతుకు కాదు. చచ్చిపోదామనుకున్నాడు. లేచి పదడుగులు ముందుకువేసి మళ్ళీ వెనక్కి వచ్చాడు. చస్తేమాత్రం ఎవరికష్టాలు గట్టెక్కుతాయి? ఏత్యాగంచేసినాసరే, తప్పును సరిదిద్దుకోవాలి. ఏవేవో నిర్ణయాలు చేసుకున్నాడు. పథకాలు వేసుకున్నాడు.

పదిగంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు. మౌనంగా గిన్నెలో వున్న అన్నం వడ్డించుకుని తిన్నాడు. దండెం మీదున్న పంట్లాం, చొక్కాలలో మంచివాటి నేరుకున్నాడు. ఉతికి ఆరేశాడు. మర్నాడుదయం చెంబులో నిప్పుకణికలువేసి ఇస్త్రీ వేశాడు. ఎవరితోనూ మాట్లాడలేదు.

అతనిలో పరివర్తన వచ్చిన మాట నిజం. అయితే ఆలస్యమైంది. చదువు లేదు. టెక్నికల్ క్వాలిఫికేషన్ ఏదీ లేదు. తను ఏ వుద్యోగానికి దరఖాస్తు పెట్టుకోవాలో తెలిసింది కాదు. మూడు రోజులు వరుసగా తిరిగి చూశాడు. ప్రతివారిని అడిగాడు. బతిమాలాడు. ప్రయోజనం లేకపోయింది. నాలుగో నాడు మధ్యాహ్నం ఆకలితో ఏదో హోటల్లో



ఆంధ్రప్రదేశకు ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ సికిందరాబాదు

వెళ్ళి కూర్చున్నాడు. అక్కడే అతనికోసం అవకాశం కాసుకూర్చుంది.

'మీరు ఇష్టం వచ్చినట్టు లెక్కలేస్తే పడుండాల్సిన అవసరం నాకు లేదు. ఈ ముష్టి వుద్యోగం నాకక్కర్లేదు.' అంటూ సర్వరు బిల్లు పుస్తకం, పెన్సిలు టేబిలుమీదుంచాడు. హోటలు యజమాని అతని జీతం ఇచ్చేసి దయచేయమన్నాడు. అంత క్రితం ఆ ఇద్దరి మధ్యా జరిగిన సంఘర్షణ రామానికి తెలియదు కాని, ఆ హోటల్లో ఓ సర్వరు పని ఖాళీ వుందని మాత్రం తెలుసు. తిన్నగా వెళ్లి తన పరిస్థితులు వివరించి ఆ ఉద్యోగం తనకిమ్మనడిగాడు. పది నిమిషాలు ఏవేవో ప్రశ్నలు కురిపించి, సగం మనసుతో పాతిక రూపాయలకు అతన్ని నియమించాడు యజమాని.

మర్నాటినుండి పనిలో చేరతానని రామం ఇంటికి వచ్చేసరికి సీత ఎక్కడికో బయలుదేరుతూంది.

'ఎక్కడికమ్మా? పట్టుమని పదడుగులు వేసే ఓపిక కూడా లేదు.' అన్నాడు.

'ఎక్కడైనా పని దొరుకుతుందేమోనని చూడకపోతే ఎలా? బండి నడవొద్దూ?'

'అమ్మా! ఇన్నాళ్లూ నా మాట నమ్మలేదు. ఎప్పుడూ నిజం చెప్పలేదు కనక. ఇప్పుడు నేనేం చెప్పినా నువ్వు నమ్మే స్థితిలో వుండవు. ఆ సంగతి నాకు తెలుసు. అయినా, దయచేసి ఒక్క నెల రోజులు ఓపిక పట్టు. నీ కొడుకులో ఏదైనా మార్పు వచ్చిందో లేదో తెలుసుకుంటావు. అమ్మా! నిన్ను బతిమాలుకుంటున్నా. ఇంత అవమానం చెల్లాయికి జరిగిన తరువాత నువ్వు పనికి వెళ్లకూడదు. నన్ను నమ్ము- నేను పూర్తిగా మారిపోయాను- నువ్వే చూస్తావు.' అంటూ సీతను బలవంతంగా తీసుకొచ్చి మంచంమీద పడుకోబెట్టాడు.

అతని శరీరంలో ప్రతి అణువూ గర్వంతో నిండిపోయింది. తను రేపట్నుంచి చేసే పని నలుగురూ మెచ్చుకునేది కాదని అతనికీ తెలుసు. కాని అమ్మను, చెల్లెళ్లను గడప దాటనివ్వడు. వాళ్ళు వున్నదానితో సుఖంగా వుంటారు. అదే తనక్కావలసింది. ఆ రోజంతా సావిత్రిని సముదాయిస్తూ, లక్ష్మితో ఆడుకుంటూ సరదాగా గడిపేశాడు. తనకు ఉద్యోగం దొరికినట్టు మాత్రం చెప్పాడు. సావిత్రి వివరాలు గురించి అడిగినప్పుడు నవ్వేసి వూరుకున్నాడు.


ఆ మర్నాటినుండి అతని కొత్త జీవితం ప్రారంభమైనది.

పొద్దున్న అయిదింటికి వెడితే రాత్రి ఎనిమిదింటికే తిరిగి రావటం. వచ్చేటప్పుడు ఏవైనా తినుబండారాలు తీసుకువస్తాడు. హోటలుకు దగ్గర్లో వుండే రాత్రిబడిలో చేరి మర్చిపోయిన విజ్ఞానాన్ని గుర్తుతెచ్చుకోటానికి ప్రయత్నించాడు. రామం చెప్పకపోయినా సీత అతనెక్కడ పనిచేసేదీ తెలుసుకుంది. మొదట్లో కంట తడిపెట్టినా 'మంచి రోజులు' వస్తాయని తృప్తిపడింది.

* * *

లక్ష్మికి మళ్ళీ జ్వరంవచ్చింది.

రెండు మూడు రోజులు అదే తగ్గిపోతుందని వూరుకున్నారు. నాలుగోనాడు డాక్టరుకు చూపిస్తే ఏదో ఇంజక్షను మందు కొనుక్కురమ్మన్నాడు. ఆ నెలజీతం పదో తారీఖుతో ఖర్చయిపోయింది. చేతిలో డబ్బు లేదు. రామం హోటలు యజమానిని బతిమాలి పదిరూపాయలు తీసుకుని డాక్టరుగారింటికి వెళ్ళాడు. ఆయన పొరుగూరు వెళ్ళాడని, మరోగంటలో వస్తాడని తెలిసింది. ఒకవేళ తను రాకపోతే మరో డాక్టరు చేత ఇంజక్షను చేయించుకోమని చెప్పిపోయాడు. రామం ఎదురుచూస్తూ అరుగుమీద కూర్చున్నాడు. విరామంలేకుండా పనిచేసి అలసిన శరీరం అతని స్వాధీనంనుండి తప్పించుకుని సుషుప్తిలో మునిగిపోయింది. మెలకువ వచ్చేసరికి రెండుగంటలు దాటింది. పరిస్థితి అర్థమైంది. ఎలాగైనా మందుతీసుకుని, మరో డాక్టరుదగ్గరకు వెళ్ళితీరాలి. లేకపోతే లక్ష్మి ఏమవుతుందో ఏమో. గబగబ లేచి అడుగులు వేయసాగాడు. చలిగాలి శూలంలా పొడుస్తోంది. భయంకర నిశ్శబ్దత. మందులషాపు దగ్గరకు వచ్చాక జేబులో చెయిపెట్టి చూశాడు. గుండె ఆగిపోయింది. పదిరూపాయల కాగితంలేదు. ఒకటికి పదిసార్లు జేబు వెదికాడు. దొరకలేదు... అవును. మత్తుగా నిద్రపోతున్నప్పుడు ఎవరో దొంగిలించివుంటారు. అతనికి ఏంచేయాలో తెలిసిందికాదు. యజమాని మరి అప్పివ్వడు. ఎవర్నన్నా అడుగుదామంటే నిశిరాత్రి. బరువుగా అడుగులు వేసుకుంటూ ఇల్లుచేరుకున్నాడు. తలుపులు తెరిచేవున్నాయి. అరుగుమీద ఎవరో నలుగురైదుగురున్నారు. గుండె గబగబ కొట్టుకుంది. అతని చూడగానే పక్కకు తప్పుకున్నారు.



చిత్రకారుడు: జి. రామకృష్ణ (హైదరాబాదు)

'పాపం!...కష్టాలమీద కష్టాలు!...అన్నీ వాళ్ళకేరావాలా?' అని సానుభూతి విసిరారు ఎవరో.

రామం తిన్నగా ఇంట్లోకిపోయాడు. సీత, సావిత్రి గొల్లుమన్నారు. లక్ష్మి ప్రశాంతంగా నిద్రపోతోంది. రామం ఎవర్నీ, ఏమీ అడగలేదు. అడిగేందుకేమీ లేదు. అయిదేళ్ళ లక్ష్మి చిన్నినోరు, పెద్దకళ్ళు, కృశించినా చిలిపితనం పోని చెక్కిళ్ళు- అన్నీ అతనికి నిజాన్ని చెప్పాయి. ఇంకా ఎవర్ని. ఏమడగాలి! గబగబ దొడ్లో చీకట్లోకి పోయి కూర్చున్నాడు.

'లక్ష్మి చచ్చిపోయింది. కాదు. నేనే చంపేశాను.' అంటూ కుమిలి కుమిలి ఏడ్చాడు.

ఆరు నెలలక్రితం లక్ష్మికిలాగే జ్వరంవచ్చింది. మందుకోసమని అమ్మనడిగి పదిరూపాయలు తీసుకు వెళ్లాడు. డాక్టరుదగ్గరకు వెళ్లకుండా ఆ డబ్బుతో తాగి మత్తుగా నిద్రపోయి, మర్నాడు ఆ సొమ్ము ఎవరో దొంగిలించారని ధైర్యంగా అబద్ధం చెప్పాడు. భగవంతుడు అవే పరిస్థితుల్ని మళ్ళీ సృష్టించి అబద్ధాన్ని నిజం చేశాడు. కాని లక్ష్మిని తీసుకు పోయాడు.

'నాకీ శాస్తి జరుగవలసిందే!' అని నెత్తి బాదుకున్నాడు.

* * *

మూడేళ్లు గడిచాయి.

ఓనాడు మధ్యాహ్నం రెండుగంటలు.

సీత ఏదో పనివుండి అరుగుమీదకొచ్చింది. నెమ్మదిగా మెట్లెక్కివస్తున్న ఆ వ్యక్తిని చూసి రాతిబొమ్మలా నిలబడిపోయింది. అతను కూడా ఆమెను చూస్తూ ఏం చెప్పాలో తెలియక ఆగిపోయాడు.

'సీతా!...అలా తెల్లబోయి చూస్తావేం? నేను వెంకట్రావుని' అన్నాడు చివరకు. సీత గబగబ లోపలికి వెళ్ళి వెక్కి వెక్కి ఏడవసాగింది. సావిత్రి కూడా నాన్నను చూసి తెల్లబోయింది.

చేతిలోవున్న మాసిన సంచి, గొడుగు గోడవారగా వుంచాడు. అతనిలో శారీరకంగా ఎలాంటి మార్పూలేదు. మూడేళ్ల క్రితం ఎలా వున్నాడో ఇప్పుడూ అంతే. కళ్ళు మాత్రం మరి కొంచెం లోతుకు పోయాయి.

'సీతా!...మన ఇల్లంతా పూర్తిగా మారిపోయింది సుమా! ఇంటికి ఎలక్ట్రిక్ దీపాలు

# మారిన మనసులు

చేయించారేఁ?...ఈ గోడమీద ఫోటోలు ఎప్పుడు చేయించారు? సావిత్రి, రామం— అన్నట్టు లక్ష్మి కనపడదే? రామం సుగుణగా వుంటున్నాడా?...' అంటూ ఏదో చెప్పబోయాడు వెంకట్రావు.

'మీరు స్నానంచేసి భోంచేయండి అంతా వివరంగా చెప్తాం' అంది సావిత్రి.

భోజనం చేశాక ముగ్గురూ ఒకచోట కూర్చున్నారు.

లక్ష్మిపోయిన సంగతి విని వెంకట్రావు చాలా బాధపడ్డాడు. సీత రామం ప్రవర్తన ఎలా మారుతూ వచ్చిందో వివరించి అతను హోటల్లో చేరేదాకా చెప్పింది.

'అంటే ప్రస్తుతం హోటల్లోనే వుంటున్నాడా?' అనడిగాడు వెంకట్రావు.

'పూర్తిగా వినండి మరి. వీడు రాత్రిళ్ళు బళ్ళో చదువుకునేవాడు. బట్టలకు రంగులు వేయటం నేర్చుకున్నాడు. ఎక్కడో, ఎప్పుడో మరి. బట్టల మిల్లులో పనిదొరికింది. అక్కడ వీడిపని చూసి మెచ్చుకుని జీతం ఎక్కువచేశారు. వాడికింద నలుగురైదుగురు పనిచేస్తున్నారు కూడా. వాడికేదో పేరు... ఎన్నిసార్లు చెప్పినా మర్చిపోతూంటాను.'

'డైయింగ్ మాస్టర్' అంది సావిత్రి నవ్వుతూ.

'ఆ...అదే! వాడికి రెండువందలు జీతం.'

'ఇప్పుడు తెలిసింది నాకుసీతా! నరహరి అప్పుడప్పుడు చెబుతూండేవాడు. ప్రతిమనిషి ఏదోవొకరంగంలో పైకి వస్తాడని, భగవంతుడు అందర్నీ సమానంగా సృష్టించాడని, అప్పట్లో నమ్మేవాడినికాదు. కాని మన రామం సంగతి విన్నాక నమ్ముతున్నా- ఏ వ్యక్తికి, ఏదిష్టమో తెలుసుకునేంతవరకే బాధలు, మనస్పర్థలు. తరువాత అంతా ప్రశాంతతే!...ఇంతకూ నేను వెళ్ళిపోవటం మంచిగా ముగిసింది!' అని నవ్వాడు వెంకట్రావు.

'అలా అనకండి!...మీకోసం మేంపడిన పాట్లు పరమాత్మకే తెలుస్తాయి. ఎలాగూ తిరిగివచ్చారు. అదే పదివేలు - పడుకుని విశ్రాంతి తీసుకోండి. రామంవచ్చాక మాట్లాడుకుందాం.' అందిసీత.

*　　*　　*

సాయంత్రం ఐదుగంటలకు పడుకున్న చోట వెంకట్రావులేడు- తల్లీ కూతుళ్లు అతని కోసం ఇల్లంతా వెతికారు- సంచి, గొడుగు వున్నచోటే వున్నాయి.

'అమ్మా! ఈ వుత్తరం చదువు - నాన్న పడుకున్నచోటవుంది' అంది సావిత్రి.

వణుకుతున్న చేతుల్తో అందుకుంది.

'సీతా,

ఈ వుత్తరం చదువుకుని నువ్వు కంట తడి పెట్టనవసరంలేదు. మూడేళ్ళక్రితం నేను ఎవరికీ, దేనికీ జడిసి పారిపోలేదు. బరువునై తిని పడితే రామం బాధపడతాడనే వెళ్ళిపోయాను. నాపూహ నిజమైంది. ఎందుకో, నేనున్నంతకాలం వాడు చిద్విలాసంగా, ఏమీ పట్టించుకోక తిరిగాడు. నేను దూరంకాగానే మీ అందర్నీ ఆనందంలో ముంచెత్తాడు- మళ్ళీ నేను కనిపిస్తే యథాప్రకారమవుతుందేమో!... నేవున్నా, లేకపోయినా మీరు సుఖంగావుండాలి. ఈ పరిస్థితుల్లో నేను వుద్యోగం వెతుక్కోటం అంత తేలికైంది కాదు. ఒకవేళ నాకు జీవనాధారం దొరక్కపోతే రామం బాధపడతాడు. వాడింతవాడయ్యాడని ముందుగానే తెలిస్తే అసలు రాకపోదును. వాడికి నా దీవెనలు - త్వరలో సావిత్రి పెళ్ళికూడా జరుగుతుంది. అప్పుడు రామంతో ఒక్క మాటచెప్పు - సావిత్రి. దాని మొగుడు కలిసి తీయించుకునే ఫోటో పేపర్లో వేయించమను- ఎక్కడ- ఎంత దూరంలోవున్నా చూసి సంతోషిస్తాను. దానికి అందమైన మొగుడురావాలి సుమా! అదంతా మనరామం చూసుకుంటాడు-వాడు గడుసరి- నే వెళ్ళిపోతున్నా. నాకోసం వెతకవద్దు- మీ అందరితోనూ నామనసు వుంటుంది. మరోసంగతి- నేను వచ్చినట్టు రామానికి తెలియనివ్వొద్దు. పిచ్చినాయన! వృథాగా బాధపడతాడు.' సీత కళ్ళవెంబడి ఆగని కన్నీటిధార! అరిచేతిలోకి వచ్చిన ఫలితం జారిపోయింది. రామం ఎన్ని ఆటంకాలువచ్చినా ఇంక మారడని ఆయన గ్రహించలేదు. సంచి,గొడుగుతీసి దాచేసింది. రాత్రి రామంవచ్చాడు.

'అమ్మా! సాయంత్రం మిల్లువదిలాక వస్తుంటే దూరంగా నాన్న కనిపించాడు. అచ్చంగా నాన్నేనమ్మా! నేను పిలుస్తూ పరుగెత్తేను. ఎక్కడ, ఎలా మాయమైపోయారోకాని అంతు చిక్కలేదు.'

సీత ఏడుపు ఆపుకుంది.

'నీ పిచ్చికాని, నాన్న వస్తే బజారంట ఎందుకు తిరుగుతారు? తిన్నగా ఇంటికి వస్తారు-మనిషిని పోలిన మనుష్యులుంటారు- నువ్వు పొరబడుంటావు.' అనగలిగింది సీత.

'ఏమోనమ్మా!....నా కళ్ళు మాత్రం నాన్నే అంటున్నాయి. నువన్నమాటా నిజమే ననుకో-నాన్న ఇంటికి రాకుండా వుండడు...అమ్మా! నాన్నను రమ్మని కోరుతూ పత్రికలో ప్రకటిస్తాను. అదే సరైనమార్గం. నేనింకా పని, పాటా లేక తిరుగుతున్నాననుకుంటున్నారేమో?'

'వద్దు రామం! ఆయన వచ్చినప్పుడు రానీ-'

'సరే...ఈ నెక్లెసు—దుద్దులు చెల్లాయికి— ఆర్డరిచ్చి రెండు నెలలైంది. ఇప్పటికి చేతికందింది.'

సావిత్రి,సీత అతనికి కనబడకుండా కళ్ళు తుడుచుకున్నారు. గోడమీది వెంకట్రావు ఫోటో తృప్తిగా నవ్వింది. ★